# 18th Day Events of Manuscriptology & Palaeography workshop

తేది:08.10.2018

ద్రావిడ విశ్వవిద్యాలయంలో "మ్యానుస్క్రిప్టాలజీ అండ్ ఫాలియోగ్రఫీ" అన్న అంశంపై డా.శ్యామల పర్యవేక్షణలో శాసనాల గురించి జరుగుతున్న వర్క్‌షాపులో భాగంగా 18వ రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కేరళ మలయాళం యూనివర్శిటీ ఆచార్య విశాలాక్షి గారు పరిష్కరించనటువంటి తాళపత్రాలను వర్క్‌షాప్‌లో పాల్గొన్న వారికి శిక్షణ ఇస్తూ పరిష్కరింపజేయించారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి నుండి విచ్చేసిన ఎన్.ఆర్..ఎస్.నరసింహం గారు తాళపత్ర గ్రంథాలు చేతిరాతప్రతులను శుభ్రపరిచి భద్రపరచవలసిన విధానాన్ని తెలిపారు. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు ఏ కారణం చేత శిథిలావస్థకు చేరుకుంటాయి, అలా కాకుండా తాళపత్రాలను ఏ మార్గాల ద్వారా పరిరక్షించుకోవచ్చు అన్న విషయాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చూపించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పూర్వీకులు మనకు ఇచ్చిన తాళపత్ర, చేతి రాతప్రతుల సంపదను భావితరాలకు అందించడానికి వాటిని మనం భద్రపరిచి పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పూర్వం తాళపత్రాలను నెమలి ఫించము, పాము కుబుసము, సుగంధ ధూపము మొదలైన వస్తువులను ఉపయోగిస్తూ తగినంత వెలుతురు, గాలి వాటిపై పడేటట్లు ఏర్పాటు చేసి తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్నారని అన్నారు. వాటిని మనం తెలియనితనం వలనో, అశ్రద్ధతోనో భద్రపరచవలసిన పద్ధతి తెలియకనో, ఉపయోగించే పద్ధతి తెలియకనో విలువైన తాళపత్రాలను పోగొట్టుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ డా.శ్యామల గారు మాట్లాడుతూ... వర్క్‌షాపులో పాల్గొన్న పరిశోధకులకు తాళపత్రాలను ఉపయోగించే పద్ధతి గురించి, పరిరక్షించుకునే పద్ధతి గురించి అవగాహన కలిగించడం ద్వారా కొంతమేరకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

